



## కౌన్సిలర్ల హుకూం!

వార్డు ప్రజలు పనుల కోసం నేరుగా వస్తే చేయవద్దు...
ఏ పనులైనా మేము చెబితేనే చేయాలి

వివరాలు మెయిన్‌లో


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 08 జూన్ , 2026 | పేజీలు : 04




## ధరల నియంత్రణకు 10న కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ధర్నాను జయప్రదం చేయండి

### తూం బుచ్చిరెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ :** పెరుగుతున్న ధరల నియంత్రకై జూన్ 10న, కలెక్టరేట్ ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం సిపిఐ దేవరకొండ మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ బిజెపి పాలనలో సామాన్యుడి బతుకు భారంగా మారిందని, పెరుగుతున్న వంట గ్యాస్, పెట్రోల్, డిజిల్ తో పాటు పప్పులు, నూనెలు, కూరగాయలు, నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని అచ్చేదిన్ వస్తాయని చెప్పి సామాన్య మధ్య తరగతి కుటుంబాల జేబులు చిల్లులు పెగుతున్నారని అన్నారు. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఇస్తున్న బిజెపి ప్రభుత్వం సామాన్యులపై మాత్రం పన్నుల భారం వేస్తూ ధరల నియంత్రణలో పూర్తిగా విఫలమైందని దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుంటే కేందర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఎద్దేవా చేశారు. ధరలను అదుపు చేయాలని కార్మికులు రైతులు మ హిళలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, జిల్లా పార్టీ కౌన్సిల్ సభ్యులు రంగారెడ్డి, ఆంజనేయులు, వెంకటరాములు, రాం రెడ్డి, వెంకటయ్య, యాదయ్య, జ్యోతిబస్, మాధవరెడ్డి, అంజ య్య, శ్రీను, భారీములు, గోవర్ధన్, వెంకటయ్య, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రాల్లో లారీలు లేక రైతన్న ఇబ్బందులు

**ప్రజాపక్షం/గుండాల :**


యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూనెగూడెం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రోజురోజుకు ధాన్యం పేరుకుపోవడంతో రైతన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం అయి నెల రోజులు గడుస్తున్నా కేంద్రాలలో ధాన్యం గుట్టలుగా పేరుకుపోవడంతో ఎప్పుడు వర్షం వస్తుందో అని రైతన్న రేయింబవళ్లు పడిగాపులు కాస్తు కేంద్రాల వద్దే ఉంటున్న పరిస్దితి. ఇన్ని రోజులు ధాన్యాన్ని తరుగు, తేమ శాతం పేరుతో కొనుగోళ్లను నిలిపివేసి తీరా కొనుగోలు చేసిన తర్వాత కేంద్రంలో ధాన్యం లారీల కొరతతో పూర్తి స్థాయిలో మిల్లులకు ఎగుమతి చేయకుండా నిలిచిపోవడంతో వర్షాలు వస్తే ధాన్యం మొత్తం మొలకెత్తి తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు తక్షణమే స్పంది ంచి నూనెగూడం ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిలిచిపోయిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలని రైతులు కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది బాక్సర్లు ఎంపిక



2

## ఘనంగా స్వామికి సహస్రనామార్చన సేవ



4

## మానవత్వం మరుస్తున్న మనుషులు



2

## మానవత్వం మరుస్తున్న మనుషులు

సిపిఐ బంటు



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఏరియా ఆసుపత్రి సిబ్బంది మానవత్వం మారుస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. నాలుగు నెలల నుంచి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మతిస్థిమితం లేని గుర్తు తెలియని మహిళను అక్కడ సిబ్బంది బయటికి పంపడం అమానుషమన్నారు. సదరు మహిళకు సపర్యలు చేయాల్సిన నర్సు స్వర్ణలత, సూపర్వైజర్ నాగరాజు రాత్రికి రాత్రి ఆమెను ఆటోలో తరలించి నడి రోడ్డులో వదిలి పెట్టారన్నారు. మానవత్వం విస్మరించిన వారిని నిబంధనల మేరకు శిక్షించాలని కోరారు.

## సర్పంచ్‌ను సన్మానించిన గ్రామీణ వైద్యుల సంఘం



**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని వల్లాపురం సర్పంచ్‌గా కేసగాని సరిత లక్ష్మణ్ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్నందున మండల రూరల్ మెడికల్ ప్రాక్టిస్ అసోసియేషన్ సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్‌ను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు కె.రమేష్, షేక్ బాలేమియా, కె.ఉపేందర్, నజీర్, ఎస్‌కె రఫీ, నాగేశ్వరరావు, సత్యమూర్తి, సతీష్, పాషా, మాధవరావు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది బాక్సర్లు ఎంపిక



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని ప్రతిభావంతులైన యువ బాక్సర్లను ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో వారి నైపుణ్యాలను చాటేందుకు వీలుగా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన అండర్ 15 బాయ్స్, గర్ల్స్ బాక్సింగ్ ఎంపికల పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి. ఎన్బిఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగం ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎన్ఎస్పి రాజీవ్ గాంధీ అవుట్డోర్ స్టేడియం ప్రాంగణంలోని బాక్సింగ్ హాల్ లో ఆదివారం నాడు ఈ ఎంపికల ప్రక్రియను చేపట్టారు. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌కు ముఖ్య అతిథులుగా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, ప్రముఖ నాయకులు గుడిపాటి నవీన్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అధికారికంగా పోటీలను ప్రారంభించారు. ఈ ఎంపికల టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు తమ ప్రతిభను కనబరచగా, అత్యుత్తమ ప్రదర్శన చేసిన 12 మంది బాలురు, 3 గురు బాలికలు మొత్తం 15 మంది క్రీడాకారులు ఈ నెల 13, 14 తేదీలలో హైదరాబాద్ మహానగరంలో జరగనున్న రాష్ట్రస్థాయి బాక్సి ంగ్ పోటీల కు జి ల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యా రు. ఇదే వేదికపై డి ఎస్ఎ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న సమ్మర్ క్రీడా క్యాంప్ ముగింపు కార్యక్రమాన్ని కూడా ఘనంగా నిర్వహించారు. వేసవి శిక్షణ శిబిరంలో క్రమశిక్షణతో పాల్గొని రాణించిన క్రీడాకారులందరికీ ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఇటువంటి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయికి ఎదగాలని అతిథులు కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ బాక్సింగ్ కోచ్ ఈ. రవీందర్ గౌడ్, సెక్రెటరీ ఈ. ప్రవీణ్, బ్యాట్మెంటన్ కోచ్ రామకృష్ణ, జూడో కోచ్ శ్రీధర్, బాక్సింగ్ సీనియర్ ప్లేయర్స్, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రీ ప్రైమరీ పాఠశాలలో టీచర్ల పోస్ట్‌లకు దరఖాస్తులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్రీ ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థులకు పాఠాలు బోధించేందుకు ఫిమేల్ టీచర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. భూదాన్ పోచంపల్లి మండలంలోని పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మంజూరైన ప్రాథమిక పాఠశాల పిల్లాయిపల్లి, ప్రాథమిక పాఠశాల పోచంపల్లి,ప్రాథమికోన్నత పాఠశాల ముక్తాపూర్, ప్రాథమిక పాఠశాల జిబ్లక్ పల్లి నాలుగు పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు బోధించుటకు బోధకురాలు కోసం ఆయా పోస్టులకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు మండల విద్యాధికారి ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత డిఈడి అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత.ఆయా పోస్టుకు అర్హత 7వ తరగతి ఉత్తీర్ణత. పోస్టుల ఎంపిక, పాఠశాల ఉన్న ఆవాసం, అదే గ్రామ పంచాయితీ, అదే మండలము ప్రకారం ప్రాధాన్యత. అభ్యర్థుల వయస్సు 18 సంవత్సరాల నుంచి 44. సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్సీ ఎస్టీ బీసీ ఈ డబ్ల్యూ ఎస్ అభ్యర్థులకు 5, దివ్యాంగులకు 10 సంవత్సరాలు సడలింపు. దరఖాస్తుదారులు దరఖాస్తును సంబంధిత ధ్రువ పత్రములతో మండల విద్యాధికారి కార్యాలయము ఈ నెల 16లోపు సమర్పించాలని కోరారు.

## కేంద్రం వడ్లు కొనకపోతే కేంద్ర మంత్రులను పొలిమేరలు దాటనివ్వం

కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్....

**ప్రజాపక్షం/భువనగిరి :** ముఖ్యమంత్రి చెప్పినట్టుగా కేంద్రం వడ్లు కొనకపోతే కేంద్ర మంత్రులను పొలిమేరలు దాటనివ్వమని 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ ఆదివారం భువనగిరిలో అన్నారు. కేంద్రం చేస్తున్న తప్పుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభాసు పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజల చేతిలో చెప్పు దెబ్బల పాలు అవుతారని, బి.ఆర్.ఎస్ పార్టీతో ప్రతి ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందం పెట్టుకునే పొలిటికల్ బ్రోకర్ కిషన్ రెడ్డి, అలాంటి వ్యక్తికి మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయి లేదు అని హెచ్చరిస్తున్నాం. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, ఇకనైనా చిల్లర చేష్టలు మానాలని హితవు పలకడం జరిగింది.

## భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే కార్యక్రమం



**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం భువనగిరి పురపాలక సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండేలో భాగంగా యోగ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ హాజరైయారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ నేడు నిర్వహించిన ఇట్టి హ్యాపీ సండే కార్యక్రమంలో యోగ నిర్వహించినందుకు చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం కొరకు తప్పనిసరిగా కొంత సమయం వెచ్చించి యోగాలు చేసుకోవాలని ఆ విధంగా చేసుకుంటే మన ఆరోగ్యమును మనమే కాపాడుకున్న వారమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఏలే భువనేశ్వరి శివ కుమార్, నాకోటి నగేష్, మున్సిపల్ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, సిబ్బంది అందరూ కూడా హాజరయ్యారు.

## కర్నాటి మాధవరెడ్డి మృతి బాధాకరం..



ఎంఎల్‌ఏ బాలునాయక్

**ప్రజాపక్షం/డిండి :** కర్నాటి మాధవరెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం డిండి మండలంలోని వావిల్‌కోల్ గ్రామానికి చెందిన కర్నాటి మాధవరెడ్డి దశదిన కర్మలో భాగంగా హస్తినాపురం జెడ్పి రోడ్డులోని పూజ బాంకెట్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాధవరెడ్డి చిత్రపటానికి పూలమాలవేఇ నివాళులర్పించారు. ఆయన వెంట మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత...

రమేష్‌నాయక్

**ప్రజాపక్షం/డిండి:** దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్‌ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ నాయక్ అన్నారు. ఆదివారం రమేష్‌నాయక్ స్వగ్రామం సింగరాజుపల్లి తండాలో కొలువైన శ్రీశ్రీ మంత్రాలమ్మ తల్లి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుడికి కావాల్సిన గ్రిల్స్‌ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. సింగరాజుపల్లి గుట్టమీద ఉన్న శ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి నూతన ఆలయానికి కావాల్సిన సామాగ్రి ఇప్పించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో తండా వాసులు ఆలయ పూజారి కస్న, నార్యా, శంకర్, జిత్య, సోమ్లా, దీప్ల, హట్య, మంగు, బిల్య, రాగ్య, తవుర్య, ఇదయ్య, క్రాంతి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు విద్య, వైద్యం ఉచితంగా అందించాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** వ్యవసా య కార్మికులకు కార్పోరేట్ స్థాయి లో ప్రభుత్వ వై ద్యా, విద్యం ఉచితంగా అందించాలని తె ల ంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్ర ధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని మేడారం గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. రెక్కల కష్టం చేసి సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల జీవనం దుర్భరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికులకు తినటానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట కరువైందన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్రం శాసన చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అధికారులకు ఆత్మీయ వీడ్కోలు



**ప్రజాపక్షం/నడిగూడెం:** అధికారులకు బదిలీలు సహజమని, వారు ఎక్కడ పనిచేసిన నీతి నీజాయితీలతో పనిచేస్తే మంచి గుర్తింపు లభిస్తుందని సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన కుంభం శ్రీను, ఎఈవో మహంకాళి మౌనిక లను ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అధికారులు ఎక్కడ పనిచేసిన నిబద్దతతో పనిచేస్తే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు. అనంతరం నూతనంగా ఎఈవో ఉమేష్, రత్నవరం పంచాయతీ కార్యదర్శి రాంపల్లి సతీష్ లకు రైతులు, గ్రామపెద్దలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, రైతులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 20వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కొల్‌ముంతల్‌పహాడ్ గ్రామంలో సంఘం గ్రామ కమిటి ఆధ్వర్యంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 12న తిప్పర్తి మండలం ఆవిశెట్టిదుప్పలపల్లి కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ సభలో వ్యవసాయ కూలీలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రామ్‌జీ చట్టాన్ని వ్యతిరేకిస్తూ భవిష్యత్తు కార్యక్రమాలు తీసుకొని ఐక్య ఉద్యమాలకు కార్యాచరణ ఈ మహాసభలో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మొగిళ్ల శ్రీనివాస్, సంఘం నాయకులు వస్కుల యాదయ్య, బాల్‌నారి, పార్వతమ్మ, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా లక్ష్మీప్రసాద్ జన్మదిన వేడుకలు




ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: జిల్లా కేంద్రా నికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీ ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్తబస్టాండ్ ఫ్లైవర్ కింద లయన్స్‌క్లబ్ వీల్స్ ఆన్‌మీల్స్‌లో భాగంగా బాటసారులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీ కాంత్, లయన్స్ క్లబ్ సభ్యులు మిర్యాల వెంకటేశ్వర్లు, మిర్యాల సుధాకర్, యాదా కిరణ్ కుమార్, సాంబశివరావులు, గుండా లక్ష్మ య్య, సంతోష్ పాల్గొన్నారు.

## ముగిసిన హాకీ శిక్షణా శిబిరం



ప్రజాపక్షం/చిట్యాల : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, యువజన, క్రీడా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన వేసవి హాకీ శిక్షణా శిబిరం ఆదివారంతో ముగిసింది. శిబిరంలో పాల్గొన్న క్రీడాకారులకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఉచితంగా సమకూర్చిన జెర్సీలను గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీభిక్షం పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు, క్రీడలు యువతకు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో శిబిరం నిర్వాహకులు గంగాపురం రాము, వ్యాయామ ఉపాధ్యాయులు మర్రి కల్పన, మర్రి సంధ్య ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, నాయకులు పల్లపు బుద్ధుడు, కోనేటి యాదగిరి, పోలగోని స్వామి, నర్సింహ్మా, మద్ది ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైదులు కుటుంబానికి స్నేహితుల ఉదారత

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వల్లపుదాసు సైదులు గౌడ్ కుటుంబానికి కానిస్టేబుల్ 2007 బ్యాచ్ స్నేహితులు కలిసి రూ.1లక్ష 50వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. సైదులు ఆకస్మిక మరణంతో తీవ్ర విషాదంలో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ ఈ సహాయాన్ని అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సహచరుడి కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా తాము అండగా ఉంటామన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, అవసరమైన సమయంలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదల నివారణపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని, నిర్లక్ష్యం



కారణంగా విలువైన ప్రాణాలు కాల్పోకూడదని పేర్కొన్నారు. సైదులు మరణం తమను తీవ్రంగా కలచివేసిందని, ఆయన కుటుంబానికి అందరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, మధుమోహన్, రవి, నాగరాజు, కరుణాకర్, సైదులు, బాలకృష్ణ, మాదవ్, కొండల్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

ప్రజాపక్షం/చివ్వెంల: అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మం జూరు చేస్తామని ఏఐ సిసి సభ్యులు రాంరెడ్డి సర్వో త్తమ్ రెడ్డి తెలిపా రు. ఆదివారం మండ లంలో ని తుల్జారావుపేట గ్రామ ంలో లావురి బేబి నాగ రాజు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. పేదల సొంతింటి కలను నిజం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. గత ప్రభుత్వం పదేండ్లలో ఏ ఒక్కరికి ఇల్లు మంజూరి చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచే స్తుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇండ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు



ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌ రవమన్నారు. ఆ భద్రతను, గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది, మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్, మార్కెట్ కమిటి డైరెక్టర్ చెన్నోజు నర్సింహాచారి, నాయకులు పత్తిపాక వెంకటేశ్వర్లు, మురారి, పత్తిపాక వేణుధర్, బానోతు బాలాజీ, ధరావత్ మోహన్ బాబు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




ప్రజాపక్షం/చిట్యాల: మరణించిన మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మిత్ర బృందం. గ్రామానికి చెందిన లోడె విష్ణుమూర్తితో కలిసి 1990 సంవత్సరంలో గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు. కాగా విష్ణుమూర్తి గత నెలలో అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది. విషయం తెలుసున్న ఆయన మిత్ర బృందం ఆదివారం మృతుడి కుటుంబాన్ని ఓదార్చి తమ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆ కుటుంబానికి రూ. 67వేల ఆర్థిక సహాయాన్ని అందించి భవిష్యత్తులో కూడా తమకు తోచిన విధంగా కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆర్థిక చేయూతలో పాల్గొన్న మిత్రులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్నేహబృందం బుంగపట్ల తిమ్మయ్య, కేసాని సత్తిరెడ్డి, కంచర్ల వెంకట్ రెడ్డి, నారాయణ ఆనంద్, నారాయణ ప్రసాద్, గంట్ల శ్రీనివాస్‌రెడ్డి, మారగోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధకుడి నుంచి పాఠ్యపుస్తక రచయితగా డాక్టర్ మల్లేష్

ప్రజాపక్షం/నకిరేకల్ : నకిరేకల్ మండలం పాలెం గ్రామానికి చెందిన డాక్టర్ మోదాల మల్లేష్ రెండు తెలుగు రాష్ట్రాల ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల రచయితల్లో ఒకరిగా ఎంపికై గుర్తింపు పొందారు. తెలంగాణలో ఈ విద్యా సంవత్సరం నుంచి అమలులోకి వచ్చిన ఇంటర్ మొదటి సంవత్సరం జంతుశాస్త్రం, ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ సంవత్సరం జీవ శాస్త్రం తెలుగు మాధ్యమ పాఠ్యపుస్తకాల రచనలో ఆయన భాగస్వామ్యం వహించారు.ఇంతకుముందు తెలుగు అకాడమీ ప్రచురించిన గ్రూప్1మెయిన్స్ సైన్స్ అండ్ టెక్నాలజీ (తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు), డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ బయాలజీ పుస్తకాల రచనలో పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ ప్రచురించిన జనరల్ స్టడీస్‌సామాన్య శాస్త్రం, డీఎస్సీ స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం పుస్తకాలకు సహరచయితగా పనిచేశారు. నీట్ అభ్యర్థుల కోసం ప్రచురించనున్న రెండు తెలుగు మాధ్యమ ఆబ్జెక్టివ్ బయాలజీ పుస్తకాల రచనలోనూ భాగమయ్యారు.పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం తెలుగు, ఆంగ్ల దినపత్రికల్లో 400కు పైగా వ్యాసాలు రాసిన డా. మల్లేష్, టీసాట్ వంటి ఛానల్స్‌లో అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పత్తి, మొక్కజొన్న, మినప పంటలను ఆశించే కీటకాలపై ఆయన చేసిన పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. పలు పరిశోధనా జర్నల్స్‌కు ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు, రివ్యూయర్‌గా సేవలందిస్తున్న ఆయన అనేక శాస్త్రీయ సంస్థల్లో సభ్యుడు, లైఫ్ మెంబర్, ఫెలో మెంబర్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలు, గ్రామస్థులు ఆయనను అభినందించారు.

## మీ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాపక్షం/దేవరకొండ: మండల పరిధిలోని కొండభీమనపల్లి మాజీ సర్పంచ్ మునుకుంట్ల విద్యావతి వెంకటరెడ్డి కుమారుడు ఎన్ఆర్ఐ మునుకుంట్ల తిరుమల్‌రెడ్డి సమాజ హితం కోసం చేస్తున్న కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం అని అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపి డా. ఎర్ర బిక్షపతి దంపతులు కొనియాడారు. ఆదివారం తిరుమల్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ



ప్రస్తుతం కొండభీమనపల్లి గ్రామంలో తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో శంకర్ నేత్రాలయ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పేదవారికి, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా నిరంతరం శ్రమించి సేవా భావంతో ముందుకు సాగడంలో తిరుమల్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయం అని అన్నారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జోగు కొమురయ్య మరణించడంతో మానవసేవే మాదవసేవ అనే నినాదంతో ముందుకు వెళుతున్న మబ్బు అబ్బాస్ ఫౌండేషన్ చైర్మన్ మబ్బు మహేష్ ఆధ్వర్యంలో ఆదివారం కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ రూ. 5016లను ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు విక్రమ్‌రెడ్డి, రామ్ పికే, చందు, ఎలందర పరుశరాములు, మధన్‌మోహన్, రాజు, సురేష్, విష్ణు, మహేష్, సర్పంచ్ పద్మ వెంకన్న, వార్డు సభ్యులు కిష్టయ్య, సుమతి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి మండల కమిటీ ఎన్నిక

ప్రజాపక్షం/తిప్పర్తి : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజేఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి,జనరల్ సెక్రెటరీ పులిమామిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడిగా పిజె విజయ్ ప్రసాద్,ప్రధాన కార్యదర్శిగా ఎ ండి రషీద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఉపాధ్యక్షులుగా జంజిరాల రవి, జానీ,బద్దం జానయ్య గౌడ్ జిల్లా సహాయ కార్యదర్శి, ప్రెస్ క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శిగా సిరసవాద గిరి, కార్యవర్గ సభ్యులుగా జరిపోతుల సైదులు లను ఎన్నుకున్నారు.

## నేడు ప్రజావాణి

ప్రజాపక్షం/దేవరకొండ: దేవరకొండ రాజస్వ మండలాధికారి(ఆర్డీవో) కార్యాలయంలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్డీవో పద్మప్రియా తెలిపారు. ఈ ప్రజావాణి డివిజన్ స్థాయి అధికారులు హాజరవుతారని ప్రజలు తమ సమస్యలను దేవరకొండ డివిజన్ స్థాయి ప్రజావాణిలో అర్జీ చేసుకోవాలని ప్రజలకు తెలిపారు.

## పారిశుద్ధ్యం మెరుగుపర్చడమే ధ్యేయం

ప్రజాపక్షం/అర్వపల్లి: గ్రామంలో పారి శుద్ధ్యం మెరుగుపర్చడమే ధ్యేయంగా పని చేస్తున్నామని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం గ్రామంలో గ్రామ పంచాయితీ నిధులతో చేపట్టిన మురుగునీటి కాలువ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో మురుగునీటి కాలువలు లేకపోవడం వల్ల మురుగునీరు వీధుల గుండా ప్రవహించి అపరిశుభ్రంగా మారాయన్నారు. దీనివల్ల సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవీందర్, పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు అలకుంట్ల నర్సింహ, మాగి మీనాక్షి, మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైన్డ్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యా బోధన జరుగుతుంది కాబట్టి విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. గ్రామములో ఇంటింటా తిరిగి పిల్లలను పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ బండి కృష్ణ, జెడ్‌పిహెచ్‌ఎస్ పిఎస్ ప్రదానోపాధ్యులు గురునాథం జగదీశ్వర, మాజీ ఎంపీటీసీ ఏదునోజు రాజానారాయణ, వార్డ్ మెంబర్స్ ఎర్ర విక్రమ్, కుమ్మరి బుచ్చిబాబు, మొగిలిపాక అనిత సుధాకర్, మొగిలిపాక గోపాల్, టీచర్స్ వందన రవి, ఉపాధ్యాయులు అంగాన్ వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వకలయిక

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మండలం లోని దత్తాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో 2004–05 సంవత్సరానికి చెందిన పదోతరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం ఘనంగా జరిగింది. 21 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు ఒకరినొకరు కలుసుకుని గత జ్ఞాపకలను గుర్తు చేసుకొని, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన కృష్ణమూర్తి, శ్రీనివాస్, దినేష్, అరుణ, వినీల అనాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో స్థిరపడితే మొదటగా సంతోషించేది గురువులే అని పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు ఏదో రకంగా సాయం చేయాలని కోరారు. సొంత డబ్బుతో తరగతి గదులకు పెయింటింగ్ వేయించడం జరిగిందని భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటామని పూర్వవిద్యార్థులు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలం శ్రీ హిందూ డిగ్రీ కళాశాలలో 2012–2015 విద్యా సంవత్సరానికి చెందిన బీకాం కంప్యూటర్స్ విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. వారు చదువుకున్న నాటి జ్ఞాపకాలను నాడు వారి గురువులు వారికి బోధించిన జీవిత ప్రమాణాలను గుర్తుకు చేసుకుంటూ తాము జీవితంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ రంగ సంస్థల్లో వివిధ రకాల సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కార్యక్రమాల్లో ఉండడానికి గల ప్రధాన కారణం నాడు గురువులు నేర్పిన విద్యా ప్రమాణాలు అని నాటి జ్ఞాపకాలను తమ కుటుంబాలతో కలిసి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తొలుపునూరిచంద్రశేఖర్ అధ్యాపకులు శ్రీదేవి, కే.నాగరాజు పాల్గొన్నారు

## భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామంలోని శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం ఆదివారం వైభవోపేతంగా నిర్వహించారు. మూడు రోజులుగా శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం, లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాల వార్షికోత్సవాలలో భాగంగా దేవాలయ చైర్మన్ పగిళ్ల సుధాకర్ రెడ్డి దంపతులచే జరిగిన కళ్యాణంలో శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. భక్తులు కళ్యాణ కర్తలు పాలకమండలి అగ్నిగుండాల్లో నడిచారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. సాయంత్రం గ్రామస్తులు భక్తులు బ్యాండ్ బాజాలతో బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాన్ని సమర్పించారు. రాత్రి కళాకారులచే నిర్వహించిన ఒగ్గు కథ అందరిని అలరించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బలం మల్లేష్, సర్పంచ్ యాట జంగయ్య ముదిరాజ్, ఉప సర్పంచ్ బద్దం వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఆలయ ప్రధాన కార్యదర్శి ప్రసాదం విష్ణు, సహాయ కార్యదర్శి ముద్దం సత్తయ్య, కోశాధికారి ముద్దం సత్యం యాదవ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చొప్పరి పాండు, మహేందర్ రెడ్డి, ఉత్సవ కమిటీ గుర్రం అదిరెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, పగళ్ళ రాంరెడ్డి, బాలం మల్లేశం, దేవరపల్లి బుచ్చిరెడ్డి, సభ్యులువెలమోని అంజయ్య, పగిళ్ళ క్రిష్టారెడ్డి, చొప్పరి సత్తయ్య పగళ్ళ లింగారెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మందాడి జంగారెడ్డి, గుర్రం పెద్దిరెడ్డి, బొర్ర వెంకట్ రెడ్డి, దేవరపల్లి రామక్రిష్ణా రెడ్డి, కంది లింగారెడ్డి, చప్పిడి వెంకట్ రెడ్డి, బడే జంగయ్య, గజ్జి రాజు, చప్పిడి సత్తిరెడ్డి, గట్టు మల్లారెడ్డి, ఎలమోని చంద్రయ్య, బడే కిరణ్, ముద్దం పరమేష్, బాలం మల్లేష్, గుండమోని విక్రమ్, పగిళ్ళ వెంకట్రెడ్డి, తుంగ సంజీవ రెడ్డి, బడే వంశీ, యాట బాను, బడే దేవేందర్, గుర్రం అర్జున్ రెడ్డి, బడే నర్సింహ్మా, ప్రసాదం వెంకటేశం, గుర్రం వేణు, మాధవరెడ్డి, ముద్దం శ్రీశైలం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/బీబీనగర్ :** తెలంగాణ మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల డిగ్రీ మహిళా కళాశాల హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలో గల కళాశాలలు యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో నిర్వహిస్తున్న మహిళడిగ్రీ కళాశాలకు 202627 సంవత్సరం గాను తక్షణ ప్రవేశాలకు కొరకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.బి రాధ తెలిపారు. ఆదివారం ఆమె ఒక ప్రకటన చేస్తూ గత సంవత్సరం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో గల కోర్సుల కొరకు బీఎస్సీ, ఫిజికల్ సైన్స్, ఎంపీసీ, ఎంఎస్‌డిఎస్, ఎంఎస్‌సిఎస్, ఏఐఎంఎల్, బీజెడ్సీ, లైఫ్ సైన్స్, బీకాం అనలెటిక్ కంప్యూటర్ అప్లికేషన్, ఫ్యాషన్ కోర్సులకు ఉచితమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ ప్రవేశాలకు అర్హత గల ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థుల్లో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 1.5 లక్ష ఆదాయం గలవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుక్స్. యూనిఫామ్. ట్రాక్ షూట్. దుప్పట్లు ఉచితంగా అందించడం జరుగుతుందని అంతే కాకుండా ప్రతిభగల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం పై చదువుల కోసం ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల కొరకు అర్హులైన విద్యార్థుల్లో ఈనెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు కళాశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించవలసిందిగా కోరారు.

## గ్రామ అభివృద్ధికి అందరి సహకారం అవసరం




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో సంస్థాన్ నారాయణపురం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి హాజరై ఆమె మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి చెందాలంటే కేవలం ప్రభుత్వ నిధుల పైనే ఆధారపడకుండా ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు. పరిశుభ్రత పచ్చదనం త్రాగునీటి సదుపాయాలు రహదారులు విద్య వైద్యం వంటి అంశాల్లో గ్రామ ప్రజలు చైతన్యంతో ముందుకు రావాలని సూచించారు. స్థానిక సర్పంచ్ ఉప్పల విజయ లక్ష్మి లింగస్వామి మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు యువత మహిళా సంఘాలు రైతులు సామాజిక సేవా సంస్థలు సమిష్టిగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమచందర్ రెడ్డి, మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కోన్ రెడ్డి నరసింహ, దేశిడి ప్రభావతి,గ్రామ రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్స్, వార్డు సభ్యులు, గ్రామ యువకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామికి సహస్రనామార్చన సేవ

**ప్రజాపక్షం/భువనగిరి :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గొప్పదృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. ఈరోజు 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింప జేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిడిగా ఒంటెద్దు వెంకటేశం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ జూలూరు నూతన కమిటీ అధ్యక్షునిగా ఒంటెద్దు వెంకటేశం ఎన్నికయ్యారు. ఆదివారం జూలూరు శుభం గార్డెన్స్‌లో గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమక్షంలో ఎన్నుకున్న కమిటీలో ఉపాధ్యక్షులుగా సిరివంగ గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా సందెని బాలకృష్ణ, కోశాధికారిగా గంగాపురం శివ, మైనార్టీ కార్యదర్శిగా ఎండి చాంద్ పాషా, సభ్యులుగా దత్తాయిగూడెం శ్రీధర కమటి శరత్ కేతం నాగరాజు, మూటపురం ప్రభాకర్, చిలువేరు ఐలయ్య, సందిని అఖిల్, కొత్తపల్లి శ్రీనివాస్, గువ్వల నాగరాజులు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీని గ్రామ సర్పంచ్ ముఖ్య కార్యకర్తలు అభినందన తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** బీబీనగర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000–2001 సంవత్సరంలో పదవ తరగతి చదువుకుని పైచదువులు చదువుకొని స్థిరపడ్డ పూర్వపు విద్యార్థులు ఆదివారం మండలంలోని రాయరావుపేట గ్రామంలో రిసార్ట్లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. అంతేకాకుండా చదువు పూర్తి చేసి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా (సిల్వర్ జూబ్లీ ఉత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. చదువుకున్న పూర్వ విద్యార్థులు మరియు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అక్కడ కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తాము చదువుకున్న పూర్వ విద్యార్థులలో ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరం ముందుండాలనిగురువులు తమ పూర్వ విద్యార్థుల ను కలిసినందుకు వారు వివిధ అభివృద్ధి రంగాలలో రాణిస్తున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుదర్శన్ రామ్మూర్తిసార్, భారతమ్మ, గుత్తా రవీందర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు, ధన రేఖ, మాళవిక, కవిత, పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం గోతిగూడెం గ్రామంలో శ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం జరిగిన కళ్యాణోత్సవంలో ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ క్యామ మల్లేష్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సతీమణి వనిత శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి సీఐ సైదిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆలయ చైర్మన్ పగిళ్ల సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పగిళ్ల రామ్ రెడ్డి, బాల మల్లేష్ లక్ష్మీ ఉపాధ్యక్షులు బాల మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ప్రసాదం విష్ణు, కోశాధికారి ముద్దం సత్యం పాలకవర్గం శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దం శ్రీశైలం, ఉప సర్పంచ్ బద్దం వెంకటరెడ్డి, దంతూరు మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్ వార్డు మెంబర్లు ముద్దం హరీష్ యాదవ్, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడిగా ఎలిమినేటి బుచ్చయ్య నియమితులయ్యారు. మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి బుచ్చయ్యకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదం రజినీ కుమార్, ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎలిమినేటి బుచ్చయ్య మాట్లాడుతూ అంకితభావం, నిబద్ధతతో పనిచేసి పార్టీ రాజ్యాధికార భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. పార్టీని బలోపేతం చేసి సంస్థాగత నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు ఎలిమినేటి బుచ్చయ్య కృతజ్ఞతలు తెలిపారు.